
# తిరోధానము



మహాశ్వేత సహజసుందరి. ఆమె సౌందర్యము మసృణ మృణాలమధురము. ఆమె కెందుచేతనో కృత్రిమ సౌందర్యము నెడల వైముఖ్యము, తస్మాత్ నగలమీద నామెకు నిరాకరణ.

నిరాభరణసుందరమైన యామెశరీరచ్ఛాయను చూచి లోకము మెచ్చుకొన లేక పోయినది. పో! అమంగళవాక్యములు గూడ పల్కినది. పాపమవి యామెకు తప్పక తగిలినవి.






## ఖర

ఒకాయన ఒకసారి విశ్వనాథను "మీరు చాలా వికారంగా మాట్లాడతారు, వికారినామ సంవత్సరంలో పుట్టారా?" అని ప్రశ్నించాడట.

"లేదు, మన్మథలో పుట్టాను. కాని నువ్వు మాత్రం తప్పకుండా ఖర నామ సంవత్సరంలోనే పుట్టి ఉంటావ్" అని జవాబిచ్చారట విశ్వనాథ.

## ఇద్దరే

ఓసారి విశ్వనాథ, ఎవరితోనో కలిసి నడచి వెళ్తున్నారట.

ఓ పెంకె మనిషి ఎదురొచ్చి "ఏమిటి ఇతనూ మీ శిష్యుడేనా అని వెక్కిరింపుగా అన్నాడట.

దానికి సమాధానంగా..

"నాకు లోకంలో ఇద్దరే ! ఒకళ్ళు శిష్యులు ఇంకోళ్ళు వెంట్రుక ముక్కలు. ఇతను శిష్యుడు. నువ్వేమిటో ఆలోచించుకో అన్నార్ట పెంకెలకు పెంకె విశ్వనాథ




## నీ మొహం

ఒకసారి ఒకతను ఎదురుపడి విశ్వనాథ వారితో "నిన్న రాత్రి మీ శిష్యుడి రేడియో టాక్ విన్నాను. నా మొహంలా ఉంది" అన్నాడట. "నీ మొహం అంత బాగుంది ఏడుస్తుందేమిటి?" అని వాత పెట్టారట విశ్వనాథ వారు.

నీలలోచనుఁడు బ్రతికి యున్నప్పుడు మహాశ్వేత సుమంగళివలె కన్పించలేదు. నేడు భర్తృవిహీనవలెను కన్పించుట లేదు. సౌమంగల్యముకన్న వైధవ్యముకన్న విభిన్నమైన యొకలక్షణ మామె మొగమున నిండియున్నది. అది సౌందర్యమేమో! ఆమె వంక చూచిన నడవిపూలు వికసించినట్లుండును.

మహాశ్వేత కృత్రిమసౌందర్యమునెడ నెంతవిముఖయో బ్రతికియున్నప్పుడు నీలలోచనుడు ఆ సౌందర్యమునెడ నంత సుముఖుడు. అతడు శ్వేత కక్కరలే నన్ని నగలు చేయించి నాడు. రకరకముల చీరలు కొన్నాడు. అవన్నియు పెట్టెలో మూల్గుచుండెను. జరీయంచుగల తెల్లని పట్టుచీర కట్టుకొన్నశ్వేత యుషస్సతివోలె ప్రకాశించును. నీలలోచనుని కన్నులకది కంటగింపు. ఎప్పుడైన భర్త బలవంతమున నామె రంగు చీరగట్టి, నగలు పెట్టుకొనునా, యతడు కాలు గడప కదిపిన వెంటనేనగలన్నియు తీసి, తన తెలిపట్టుచీర కట్టుకొని శరన్మేఘముచాటు చంద్రశలాకవలె పూదోటలో విహరించుచు నూపిరి తీసికొనును.

మహాశ్వేత గొప్పయింటి బిడ్డ. ఆమె తండ్రి యామెను సంస్కృతాంధ్రములయందు చక్కని పండితురాలిని జేసినాడు. ఆమె రసగ్రహణ పారీణ. విద్యావికాసము చేత శరీరముతో పాటు ఆమె మనస్సుగూడ క్రమక్రమముగ లేతయరఁటియాకు వోలె సౌకుమార్యసీమయైనది. ఆమెమనస్సు భావతరంగములలో చిఱునావవలె విహరించు చుండును.

ఆమెకు ఆమె భర్తకు మధ్యనున్న ప్రేమసూత్రములు మృణాల సదృశములు. సౌందర్యము విషయమున నిద్దరి భావములు ఏకీభవించలేదు. ఈమెకు మల్లిపూనిన యిష్టము. అతనికి మందారపుష్పముమీఁద నభిమానము. ద్విధాస్రుతంబులగు వారి జీవనవాహినులు, పాపము, కలియలేదు.

ఇప్పుడు మహాశ్వేతకు పదునెన్మిదవయేడు. ఆమెకు పదునారేడులు రాకమునుపే నీలలోచనుడు గతించినాఁడు. ఆ తరువాత సంవత్సరమువరకు శ్వేతజీవితము ప్రశాంతగంభీరయైన నదివలె ప్రవహించినది.

ఒకనాడు శ్వేత పూదోటలో నొంటరిగా తిరుగుచున్నది. తాను పెంచుకొన్న లేడికూనవెంటనే వచ్చుచున్నది. నడుచుచు, నడుచుచుపోయి, యామె యొకచోట నిలువబడినది. ఆ ప్రక్కనే యొక మందారవృక్ష మున్నది. అది ఆపాదమస్తకము పూచిన తంగేడువలె, సంధ్యాసతివలె, కొట్టవచ్చినది. ఆ మొక్క నీలలోచనుడు, శ్వేత సౌందర్యాభిప్రాయములను భేదించుటకుగాను, రెండు సంవత్సరముల క్రింద నాటినది. నేటి కది కుసుమితయైనది. పాపము, నీలలోచనుఁడు మాత్రములేగడు. ఆ మందారమువంక చూచినతోడనే శ్వేతకు కన్నులు తిరిగినవి. ఆ రక్తశోభలో నేమో యున్న దనిపించినది. ఆ యెర్రని కాంతులకు తాళలేక శ్వేత నిలువెల్ల వణికిపోయినది. కన్నులు మూసికొన్నది.

ఆహా! అది యేమి? అది యేమి? కన్నులు మూసికొన్నంతనే యెవరా యెదురుగాఁ బ్రత్యక్షమైనది? ఆహా! నీలలోచనుఁడా! ప్రసన్నదీనమైన యీ వదనము మహాశ్వేత వంక కనుఱెప్ప వాల్చక చూచుచున్నది. ఆ ప్రసన్నదీనతా మాధుర్యమున కాగలేకపోయినది శ్వేత. కన్నులు తెరచినది. ఎదుట మందార వృక్షము. ప్రక్కన లేడిపిల్ల.

మనస్సునకు భారము తగ్గలేదు. ఆమె పైకి నేదో మార్పు వచ్చినది. తన గదిలోనికి పోయి ప్రక్కమీఁద పరున్నది. శ్రమచేత కనులు మూతపడినవి. అహో! కట్టెదుట నదిఏమి? మరల నా నీలలోచనుని వదనము. శ్వేతకు భయము వేసినది. ఆమెకేమియు తోఁచలేదు. గది నాల్గువంకలు చూచినది. లేచిపోయి యచ్చటనున్న బీరువా తీసినది. నీలలోచనుడు సంవత్సరము క్రింద కొన్న ఎఱ్ఱని పట్టుచీర బీరువా యడుగు భాగమున నేమియో పుస్తకముల కింద నలిగిపోవుచున్నది. అది తీసినది. కట్టుకొన్నది. ఆ తీసికొనుటకు కట్టుకొనుటకు గంటసేపు పట్టినది. శ్వేతతల్లి యానాడామె వంక నివ్వెరపోయి చూచినది. ఆ చూపు సరిగా నీలలోచనుఁడు చూసినట్లున్నది.

ఆ రాత్రి యామెకు నిద్ర పట్టలేదు. కన్నులు మూసికొన్నచో నీలలోచనుఁడు. ఇంక భయము చేత శ్వేత కన్నులు మూయలేదు. ఏ రాత్రివేళనో కనుమూతకన్న నిద్రయే ముందుగా వచ్చినది కాబోలు.

మఱునాడామె ప్రొద్దెక్కి లేచినది. తగినంత కాలము నిద్రించుటచేత నామె దేహము కొంచెము తేలికగానైనది. అది మొదలామెకు సౌందర్య విషయమున నభిప్రాయములు మాఱినవి. రంగుచీరలు తక్క నామె యిప్పుడు మరొక్క చీర కట్టదు. తల్లి వలదన్న కొలది, యూరివారు చెప్పుకున్న కొలఁది నగలు ధరించుచున్నది. ఇందుకు గారణమున్నది. కనులు మూసినచో నామెకు నీలలోచనుఁడు ప్రత్యక్షమగుచున్నాడు. అతడు కనపడకున్న బాగుండునని యున్న దామెకు. ఆమె ఏమి చేయగలదు? నిస్సహాయమైపోయినది. కనులు మూసెనా అతని సాక్షాత్కారము.

అతడు కనంబడినపుడెల్ల నామె కమితభయము వేయుచున్నది. ఆమె ఎఱ్ఱచీర కట్టుకొని యొడలెల్ల నాభరణములు తాల్చినపుడు, కనులు మూసికొనుట తటస్థించెనా, అపుడును నీలలోచనుఁడు కన్పించుచున్నాడు. కాని యామె కెందుచేతనో భయముగా నుండదు. విగతభూషణయై తెల్లచీర దాల్చియున్నపుడు కర్మము చాలక కనులు మూసిదదనుము. పాప మామెకే కొండయో విరిగివచ్చి నెత్తిపైబడునన్నంత భీతి కల్గుచున్నది.

ఈ మార్పువచ్చి నేటికి సంవత్సర మైనది. శ్వేతకిప్పుడు పదునెన్మిదవయేడు. ఈ సాయంకాలమున నామె యభ్యంగముచేసి సర్వావయవములయందు మనోజ్ఞ భూషణములు తళత్తళలాడు సంజయెరుపు బంగరుపువ్వుల బనారసు చీరకట్టి తోటలోనున్న చలువరాతిపై తల విరియగబోసికొని యారబెట్టుకొనుచున్నది.

అప్పటి యామె యా సౌకుమార్యమును ఆనందమును ఆ దృగంతవిన్యాస వైఖరులను జూచినవారి కామె వాసక సజ్జికవలె దోఁచును. అప్పుడొక్క మలయపవనకిశోర మా పుష్పవాటికానుగంధాకృతి మెల్లఁగా నామె మీఁదకు వీగచినది.

దూరములో నెవరో వచ్చుచున్నట్లయినది. శ్వేత అటు చూచినది. మందార మటుపోయినది. ఎదురుగా రాధారాముడు కనంబడినాఁడు. ఇరువురు నొకరివంకనొకరు నిశ్చలముగా చూచుకొనిరి. అరనిమునము ప్రపంచము మాట వారికి తెలియదు. మరల నొక్క గాలి కెరటము

వచ్చినది. శ్వేత యులికిపడిచీర సర్దుకొని చలువరాతి మీఁద నుండి లేచి తొలఁగిపోయినది.

రాధారాముని శ్వేత యిదివరకు చూడలేదు. కాని యాతని నామె యెరుగును. అతనిపేరు "రాధారాం." ఇతడును శ్వేత యన్నగా రగు మధుకాంతుడును స్నేహితులు. రాధారాం బొంబాయిలో నొకపత్రిక కధివతిగా నున్నాడు. మధుకాంతునిచూచిపోవుటకు వచ్చినాడు. నాల్గురోజులయినది వచ్చి. శ్వేత సంగతి అతనికి తెలియును, అతడును ఇదివరకామెను పరీక్షగా చూడలేదు. నేఁ డామె యంద మాతని నమ్మోహితుని చేసినది. రాధారాం తత్త్వజ్ఞానసభవాఁడు. ఇంతవరకు బ్రహ్మచారి.

ఇరువురును ఎవరిదారిని వారు వెళ్ళిరి. దీపములు పెట్టువేళకు శ్వేత తాను క్రొత్తగా నాటిన మందారమున కుతోటమాలి నీళ్ళు పోసెనో లేదో చూచుటకు తోటలోనికి వచ్చెను. ఆ మందారము తానింతవరకు కూర్చున్న చలువ రాతికి దగ్గరలో నున్నది. శ్వేత చూచినది. మందారము బోదెలో పోసిన నీళ్ళు పీల్చుకొనుచున్నది. కాని లేడిపిల్ల దాని చివుళ్ళన్నియు కొరికి తిన్నది. శ్వేతకు విసుగుపుట్టిచలువరాతిమీఁద కూర్చుండఁబోయినది.

శ్వేత కాశ్చర్యమైనది. ఆ చలువరాతిమీఁద రెండు తెల్ల గులాబిపూవు లొకటిగా కట్టి యుంచఁబడెను. శ్వేత యా పూవుల వంక నిశ్చలముగా చూచినది. ఒక్క యరనిమున మామె యచ్చోట నిలుచుండి నెమ్మదిగా నింటిలోనికి పోయినది.

నంజ చీగకటులు వచ్చినవి.

రాతిరి పది గంటలు కావచ్చినది. శ్వేత తన గదిలోనికి పోయినది. దీప మెక్కించి తనశయ్యకు దగ్గరగా నుంచి చదువుటకు కాదంబరి తీసినది. ప్రక్కపై గూర్చుండఁబోవునరి కామె యాలోచనానిమగ్నయైనది. ప్రక్కమీద రెండు - గులాబీ పూవులగుత్తియు గనఁబడినది. ఆమె హృదయము నేదియో తాకినట్లైనది. ఆమె కొంచెముసేపట్లే నిలిచి ఆ పూవుగుత్తి నెమ్మదిగాఁ దీసి దూరముగా నున్న బల్లపై నుంచి వరుండి చదువ నారంభించెను. చదువు సాఁగలేదు. విసిగి చివరకు దీపము తగ్గించియటు తిరిగి కనులుమూసికొనెను. నిరంతరము ప్రసన్నదీనముగా జూచు నీలలోచనుని మొగము నే దేలకోతేజోవిహీనముగా నున్నది. తేజోవిహీనత కాదు. ప్రసన్న దీనముగానే యున్నది. కాని మునుపటి యంతగా లేదు.

రాధారాం మరునాడు వెళ్ళిపోయినాడు. అతనితో మధుకాంతుడును వెళ్ళినాడు. మూడవ రోజున మధుకాంతుని చిరునామాతో రాధారాం నంపాదించుచున్న పత్రిక మధుకాంతుని ఇంటికి వచ్చినది. ఇది వరకాపత్రిక యిచ్చటికి ఇచ్చటికి వచ్చుటలేదు. తపాలా వానివద్ద నుండి శ్వేత యాపత్రిక నందుకొన్నది.

ఒకనాడు శ్వేత తోటలో తిరుగుచున్నది. లేడిపిల్ల పిలకలు కొఱికి వేసినది కాబోలు, ఆ మందారపు మొక్క చనిపోయినది. అచ్చటి నుండి నెమ్మదిగా మూడు నంవత్సరముల క్రింద నీలలోచనుడు నాటిన మందారము వద్దకు పోయినది. అది శిశిరర్తువు. మందారమింకను కొంచెముగా పూయుచునేయున్నది. ప్రొద్దు గ్రుంకినంతనే చలివేసి యామె సేలువ కప్పుకొని పోయి వండుకొన్నది. తలనిండ మునుగు వైచుకొని కన్నులు మూసికొన్నది. నీలలోచనుడు దూర దూరముగా పోవుచున్నట్లైయినది. ఇంతలో వెనుకనుండి యెవరో తన్ను తాకినారు. వెను తిరిగి చూచినది. లేడిపిల్ల. ముద్దుగా లేడిపిల్లను దగ్గరకు తీసుకొని దానిమూతి చేతితో పట్టుకొన్నది. గిన్నెవలె నున్న మందార పూవులో లేడి మూతి పెట్టినది కాబోలు దాని ముట్టెయంతయు మందార కుసుమకింజల్కములే. శ్వేత లేచి కూర్చుండి తన పైట చెఱంగుతో దానిముట్టె తుడిచి శుభ్రముచేసి దానిని కౌగలించుకొని దానికి గూడ సేలువ కప్పెను. అది యూపిరాడక వదలించుకొని పారిపోయినది.

రాధారాం దగ్గరనుంచి శ్వేతకు తరచుగా నుత్తరములు వచ్చుచుండెను. ఆమె మాత్రము నూటికి కోటికి నొక్క జవాబు వ్రాయుచుండెను. శ్వేతలో నేదియో ఇంకొక మార్పు గోచరించుచున్నది. అది హఠాత్తుగా నొక్కసారి కల్గినదికాదు. గాన నది యేదియో తెలియుటలేదు. అది క్రమక్రమముగా సువ్యక్తమే యగుచున్నది.

ఆమె ఇపుడు ఒత్తురంగు చీరలు కట్టుట మానివేసినది. గులాబిరంగు, గోధుమరంగు మొదలగు లేత రంగుల చీరలు కట్టుచున్నది. ఒడలిమీద భూషణములు కొద్దిగా తాల్చుచున్నది. మునుపటికన్న నామె మొగములో నుత్సాహము ద్యోతకమగుచున్నది. ఆమె సౌందర్య మంతకంతకు జిల్లపూవువలె, మొగలి పుప్పొడివలె, తెల్లని యేకువలె, నిండు విఁజిగిపోయిన కాలువవలె, మల్లెపూవువలె నిగనిగలై సొగసు మీరుచున్నది. చకితములైన యామె లోచనములు అంతకంతకు నిశ్చలములగుచున్నవి.

శిశిరము వెనుక బట్టినది. మందారము పూయుట మానినది. మల్లితీవ విరియఁ బూచినది. ఆ పూఁదోటలో శ్వేత యొక యుత్తరము చదువుకొనుచు నడుచుచున్నది. ఆమె చేతులకు సన్నని బంగారు మురుగులును మెడలో నొక బంగారు గొలుసు మాత్రమే యున్నవి. జరీపోగులు గల తెల్లని పట్టుచీర యామె యొడలిపై శరత్కాల మేఘశకలము వలె వాయుధూత మగుచున్నది.

రాధారాం వచ్చినాఁ డింతలో. ఒకరొక్కరు కౌగిలించుకొన్నారు. తాను చదువుచున్న యుత్తరము శ్వేత మాటు చేసినది. రాధారాం దానివంక చూచి యామెకు తెలియ నట్లు నవ్వినాడు. రాధారాం శ్వేతవంక నిలువున చూచి, యామె యానాఁటివేషము మిక్కిలి రమ్యముగానున్నదని చెప్పి, మరుసాటి మధ్యాహ్నము తమ పెండ్లివేళ నట్లే వేషము నంతరించుకొమ్మని చెప్పినాడు.

శ్వేత కొంచెము లజ్జావనతవదనయైనది. రాధారామునకా లజ్జా మధురిమవలన నానందమై యామెను కౌగలించుకొని యామె చుబుకము నెత్తి యా యెఱ్ఱని పెదవులపై నొక చుంబనము చేసినాడు. అప్పటి యానంద పారవశ్యమున నప్రయత్నముగా శ్వేత కన్నులు మూతపడినవి. శ్వేతకు చప్పున తెలివి వచ్చినది. నీలలోచనుఁడు కనబడలేదు. ఆమె కాశ్చర్యమైనది. అది నిజమో, అబద్ధమో అని తరువాత పది నిమేషములలో నామె యొక వందసార్లు కనులు మూసి కొన్నది. నీలలోచనుని చిహ్నముగూడ లేదు. అది మొదలామె జీవితాంతము వరకు మరల నామెకు నీలలోచనుని రూపము కనిపించలేదు.

●




## బయటనుంచే

విశ్వనాథవారు బందరులో ఉన్న రోజులు అవి. ఎవరో ఒకాయన కొత్తగా బందరు వచ్చాడట. ఆ రోజుల్లో బందరులో గాడిదలు ఎక్కువగా ఉండేనట. ఆ క్రొత్తగా వచ్చినాయన కొంచెం వ్యంగ్యంగా "ఏమిటండీ బందరులో గాడిదలెక్కువల్లె ఉందే?" అన్నాడట. దానికి సమాధానంగా విశ్వనాథ "అబ్బే! ఇక్కడవి తక్కువేనండీ. బయటనుండి వచ్చేవే ఎక్కువ" అన్నారట.

## జాయింట్

ఓ అభినందనసభ. వయస్సులో చిన్నవాడైన ఓ జాయింట్ కలెక్టర్ గారు ముఖ్య అతిథి. విశ్వనాథవారు అధ్యక్షులు. "ఈసారి మళ్ళీ మేము కలుసుకునే నాటికి ఇతని ఈ ఉద్యోగంలో ఉన్న జాయింట్ పోవాలని ఆశీర్వదిస్తున్నాను." విశ్వనాథవారి పలుకులు. సభంతా నవ్వులు.



## ఇంట్రాసోల్

విశ్వనాథవారి చివరి రోజులు, హాస్పటల్లో డాక్టర్లు ఇంజక్షన్లు ఇస్తున్నారు. "ఇంట్రాముజిల్" ఇస్తే నెప్పి పెడుతుందని "ఇంట్రావీనస్" ఇస్తున్నారు. ఇస్తున్న వాడొక అనుభవజ్ఞుడైన డాక్టరు. నరం దొరక్క నానాబాధగా ఉంది. అంత బాధలోనూ తన చమత్కారధోరణి వదల్లేదు మహాకవి విశ్వనాథ. "ఒరే, అబ్బాయ్! ఈ ఇంజక్షన్ ఇంట్రావీనసా? లేక ఇంట్రాసోలా?" అని అడిగారు.